www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -195 శుక్రవారం17 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# 50 శాతానికి మించొద్దు



## బీసీ రిజర్వేషన్లు... సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు



- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి

**అక్టోబర్ 16ప్రజావినికిడి,**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి లోబడే ఉండాలని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేసింది. అవసరమైతే పాత రిజర్వేషన్ల విధానంతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది. వివరాల్లోకి వెళితే, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు గతంలో స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. **మిగతాది 2లో...**

# మా దేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

- రష్యా చమురుపై ట్రంప్ వ్యాఖ్యలకు భారత్ కౌంటర్
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ వెల్లడి
- ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత విదేశాంగ శాఖ
- ఇంధన భద్రత, ధరల స్థిరత్వమే తమ లక్ష్యమని వెల్లడి



విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

**అక్టోబర్ 16ప్రజావినికిడి,**
రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్పందించింది. దేశ ఇంధన భద్రత, వినియోగదారుల ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇంధన దిగుమతుల విషయంలో తమ విధానాలు పూర్తిగా దేశీయ అవసరాల మేరకే ఉంటాయని పేర్కొంది. ఎన్డీటీవీ కథనం ప్రకారం, "రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ ఆపేస్తుందని ప్రధాని మోదీ నాకు హామీ ఇచ్చారు. ఇది వెంటనే జరగకపోయినా, ఆ ప్రక్రియ త్వరలోనే ముగుస్తుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. **మిగతాది 2లో...**

# గుజరాత్ మంత్రుల సంచలన నిర్ణయం

**కేబినేట్ మొత్తం రాజీనామా - నేడు కొత్త కేబినేట్ ప్రమాణం**



అహ్మదాబాద **అక్టోబర్ 16ప్రజావినికిడి,:** గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. గుజరాత్ కేబినెట్‌లోని మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. సీఎం భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16మంది మంత్రులంతా తమ పదవులకు గుడ్ బై చెప్పారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించడంతో మంత్రులంతా రాజీనామా చేయాల్సి వచ్చిందిమిగతాది **2లో...**


# మరో 170 మంది

## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

**ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు**

**లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



న్యూఢిల్లీ, **అక్టోబర్ 16ప్రజావినికిడి,**
:మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. **మిగతాది 2లో...**

# వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చే మెసేజ్‌లను చూసి మోసపోవద్దు




- కేంద్ర ప్రభుత్వ పథకాల పేరిట సైబర్ మోసాలు : తెలంగాణ పోలీసుల హెచ్చరిక
- వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చే మెసేజ్‌లను చూసి మోసపోవద్దని హెచ్చరిక
- అర్హత చెక్ చేసుకోవాలంటూ పంపించే లింక్స్‌పై త్వరపడి క్లిక్ చేయవద్దని సూచన
- అపరిచితులు పంపించే లింక్స్, మెసేజ్‌లకు స్పందించవద్దన్న తెలంగాణ పోలీసులు

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత



- 'స్థానికం'పై రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం
- బీసీ రిజర్వేషన్లపై న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే
- ఖరీఫ్‌లో పండించిన ప్రతి గింజనూ కొంటాం
- మద్దతు ధరతోపాటే సన్నాలకు రూ.500 బోనస్
- మెట్రో ఫేజ్-2పై సీఎస్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ
- రాష్ట్రంలో మరో మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు
- రూ.10,547 కోట్లతో హ్యామ్ రోడ్లు
- రక్షణ శాఖకు 435 ఎకరాల భూ కేటాయింపు
- డిసెంబరు ఒకటి నుంచి ప్రజా పాలన విజయోత్సవాలు : రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి
- 23న మరోసారి భేటీకి నిర్ణయం



# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు

**ఏపీకి అండగా ఉంటాం :చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..: ప్రధాని మోదీ**



- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

**కర్నూలు అక్టోబర్ 16ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా **మిగతాది 2లో...**

# మీడియా ముందుకు వెళ్లకండి..

## కూర్చుని మాట్లాడుకుందాం : కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!

- ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి మీనాక్షి సూచన
- సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు ఆరోపణలు
- దీంతో ఓఎస్డీగా సుమంత్‌ను తప్పించిన ప్రభుత్వం



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 50 శాతానికి మించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే నిర్వహించి, శాస్త్రీయంగానే రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించామని, దీనిపై అసెంబ్లీలో కూడా అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని కోర్టుకు వివరించారు.

అయితే, రిజర్వేషన్లు 50 శాతం మించరాదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన కృష్ణమూర్తి తీర్పు స్పష్టంగా చెబుతోందని ప్రతివాదుల తరపు న్యాయవాది బలంగా వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ కొనసాగుతున్నందున తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఈ దశలో పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేమని పేర్కొంటూ కొట్టివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా ఈ కేసులో విచారణను కొనసాగించాలని హైకోర్టుకు సూచించింది.సుప్రీంకోర్టు తాజా తీర్పుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మళ్లీ ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. త్వరలో జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మా ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశం కావడంతో భారత విదేశాంగ శాఖ దీనిపై అధికారికంగా స్పందించింది.విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "భారత్ భారీ మొత్తంలో చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయంగా ఇంధన ధరల్లో ఒడిదొడుకులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యత. మా దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యం ఆధారంగానే ఉంటాయి" అని వివరించారు."స్థిరమైన ఇంధన ధరలు, సరఫరాల భద్రత అనేవి మా ఇంధన విధానంలోని రెండు ప్రధాన లక్ష్యాలు. దీనికోసం మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఇంధన వనరులను విస్తృతం చేసుకుంటున్నాం" అని ఆయన తెలిపారు. ఇక అమెరికా విషయానికొస్తే, చాలా ఏళ్లుగా ఆ దేశం నుంచి ఇంధన సేకరణను పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని, గత దశాబ్ద కాలంలో ఇది క్రమంగా పెరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం కూడా భారత్‌తో ఇంధన సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఆసక్తి చూపుతోందని, ఈ విషయంపై చర్చలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

# వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చే మెసేజ్‌లను చూసి మోసపోవద్దు

**అక్టోబర్ 16ప్రజావినికిడి,**

కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. వాట్సాప్ గ్రూపులలో వచ్చే సందేశాలను చూసి మోసపోవద్దని, అర్హత కోసం లింక్స్‌లపై క్లిక్ చేసి మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

వాట్సాప్ గ్రూపులలో సైబర్ నేరగాళ్లు ఫేక్ లింక్స్‌లను పంపి, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయని నమ్మబలుకుతారని పేర్కొన్నారు. అర్హతను పరిశీలించుకోవాలని ఆశ చూపుతూ లింక్‌లను పంపుతారని, వాటిపై తొందరపడి క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అపరిచితులు పంపించే లింక్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు.

# మీడియా ముందుకు వెళ్లకండి..

## కూర్చుని మాట్లాడుకుందాం

## : కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!

హైదరాబాద్ **అక్టోబర్ 16ప్రజావినికిడి,**

"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారు.

కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు.

అయితే, కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.

# గుజరాత్ మంత్రుల సంచలన నిర్ణయం

.(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు విస్తరించనున్నారు' అని వెల్లడిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంత్రివర్గ విస్తరణలో భాగంగా సగం మంది వరకూ పాత మంత్రులే ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే 10 మంది వరకూ కొత్త వారిని మంత్రులుగా తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ధర్మేంద్ర సిన్హ్, రిషికేశ్ పటేల్, ముఖేష్ పటేల్, భూపేంద్రసింగ్ చుడాసమా తిరిగి తమ మంత్రి పదవులను దక్కించుకునే అవకాశం ఉందని.. అలాగే కనుభాయ్ దేశాయ్, రాఘవ్జీ పటేల్, కున్వర్జీ బవలియా, మురుభాయి బెరా స్థానంలో కొత్త వారిని తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా, ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో సీఎం పటేల్ సహా 17మంది మంత్రులు ఉన్నారు. ఎనిమిది మంది క్యాబినెట్ స్థాయి మంత్రులు కాగా.. మిగతా వారు సహాయ మంత్రులుగా ఉన్నారు. గుజరాత్ అసెంబ్లీలో మె?త్తం 182 మంది సభ్యులు ఉన్నారు. ఈ 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో 27 మంది లేదా మొత్తం సభలో 15శాతం మంది మంత్రులు ఉండొచ్చు. మరోవైపు నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరవుతారని భావిస్తున్నారు. ఈ మేరకు గురువారం నాటికి బీజేపీ ఎమ్మెల్యేలంతా గాంధీనగర్‌కు చేరుకోవాలని పార్టీ సైతం ఆదేశాలు జారీ చేసింది. అయితే, మంత్రి పదవులు ఎవరెవరికి దక్కుతాయనే అంశం ఇప్పుడు గుజరాత్ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

**రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం**

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు**

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత



16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

**పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ**

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

**ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర**

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

హైదరాబాద్ **అక్టోబర్ 16ప్రజావినికిడి,**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 'ఇద్దరు పిల్లల' నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని తీర్మానించింది. ఖరీఫ్‌లో పండించిన ప్రతీ గింజనూ కొనాలనీ, సన్నాలకు మద్దతు ధరతోపాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. మరో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఆయన మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను వెల్లడించారు.

'కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్రంలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఖరీఫ్ సీజన్‌లో కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశాం. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నులను మిల్లింగ్ చేసి గోదాముల్లో నిల్వ చేస్తాం. అయితే ఇప్పుడున్న సామర్థ్యం ప్రకారం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం ఉందని కేంద్రం తెలిపింది. అయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి వర్గం నిర్ణయించింది' అని పొంగులేటి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీం కోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై క్యాబినెట్ చర్చించిందని ఆయన తెలిపారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయవాదులు, న్యాయ నిపుణుల సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్లేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు.

రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను మంత్రివర్గం ఆదేశించిందని పేర్కొన్నారు. మెట్రో రైల్ ఫేజ్-1, ఫేజ్-2 ఏ, ఫేజ్-2 బీపై మంత్రి వర్గంలో సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. ఎల్‌అండ్‌టీకి చెల్లించాల్సిన మొత్తం ఫేజ్-2 నిర్మాణానికి కావాల్సిన నిధులు, కేంద్రం విధించిన షరతులు తదితర అంశాలపై చర్చించి నివేదిక సమర్పించేందుకు సీఎస్ నేతృత్వంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి మొదలగు ఉన్నతాధికారులతో కమిటీ వేయాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. డిప్యూటీ సీఎం చైర్మెన్‌గా ఉన్న మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీకి అధికారుల కమిటీ నివేదిక అందిన తర్వాత మంత్రి వర్గంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ఆచార్య జయశంకర్ వర్సిటీకి అనుబంధంగా మరో మూడు కొత్త వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ లో వాటిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఇందుకోసం మంత్రుల కమిటీని నియమించాలని తీర్మానించినట్టు తెలిపారు. రూ.10,547 కోట్లతో నిర్మించే 5,566 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు త్వరలో టెండర్లు పిలవాలని మంత్రివర్గం లో నిర్ణయించామని అన్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్న క్రమంలో ఆ శాఖకు ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు.

కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసిందని పొంగులేటి చెప్పారు. మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానించిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలకు కావాల్సిన భూములను కేటాయించాలని నిర్ణయించామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌తో పాటు మరో ఏడెనిమిది విభాగాలకు భూములను అలాట్ చేసినట్టు తెలిపారు. నల్సార్ యూనివర్సిటీకి 7ఎకరాల భూమిని కేటాయించామనీ, గతంలో స్థానిక విద్యార్థులకు ఉన్న 25 శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచామని తెలిపారు.

**కొండా సురేఖ గైర్హాజరు**

క్యాబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ గైర్హాజరయ్యారు. తనకు తెలియకుండానే తన ప్రయివేట్ ఓఎస్టీని ఉద్యోగం నుంచి తొలగించడం, అతన్ని అరెస్ట్ చేసేందుకు తన ఇంటికి పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే క్యాబినెట్ భేటీకి రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆమె రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ కారణంగా మంత్రివర్గానికి హాజరు కాలేకపోయారని అధికార వర్గాలు తెలిపాయి.

# మరో 170 మంది

ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు



చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.

లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం17 అక్టోబర్ 2025

## ముగ్గురు పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీకి అర్హత..

### గ్రామీణ నాయకుల్లో ఆనందం..

### నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్..



**ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 16** ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా పోటీకి అర్హులే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించడం ఎంతో సంతోషించదగ్గ విషయం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు పోటీ చేయరాదని గత ప్రభుత్వంలో అమలులో ఉన్న నిబంధనను సవరించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ శంషాబాద్ పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించడం పట్ల సంతోషంగా ఉందంటూ ఈ రోజు నాయకులకు ఎంతో శుభదినం అని అనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఇది చాలా కాలంగా మనం కోరుకున్న మార్పు నేడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో ముఖ్యంగా 7గ్రామీణ ప్రజాప్రతినిధుల్లో ఆనందాన్ని కలిగించింది అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి..





**ప్రజావినికిడి,(మాహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ రంగనాయకుల కాలనీకి చెందిన గిరిజనులు తమ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు.ఈ మేరకు వారు మంగళవారం మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.గిరిజన ప్రతినిధులు ఆలయ స్థలం సూచించి,ఆ ప్రదేశంలో దేవాలయ నిర్మాణానికి సహకరించవలసిందిగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గిరిజనుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులతో మాట్లాడి సహాయ సహకారాలు అందించేందుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాతం పవన్ యాదవ్,ఇస్లావత్ శీను నాయక్,నైనావత్ రవి నాయక్,జతవత్ ప్రసాద్,జతవత్ సోమ్లీ,జతవత్ రుక్కి, శివ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని భూములపై తప్పుడు ప్రచారం తగదు

### -యోగేందర్ నాథ్



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** హైదరాబాద్ బేగంబజార్ శంకర్ బాగ్ తోప్కనా లోని తుల్జా భావని భూములు కబ్జా గురి అవుతున్నాయనితప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ యోగేందర్ నాథ్ అన్నారు.గుడికి రాని వాళ్ళు దేవున్ని మొక్కని వారు,ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు గుడి కమిటీ పైన లేనిపోని అబండాలు అబద్దాలు మాట్లాడుతున్నారని తెలిపారు.తుల్జా భవాని మాత గుడి సంబంధించిన భూములని ఆక్రమించుతున్నారని, దాన్ని ఎవరు పట్టించుకోవటం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. ఇంతకుముందు సర్వే చేసినప్పుడు ఎంతనైతే భూమి ఉందో ఇప్పటికీ కూడా అంతే భూమి ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమంది చైర్మన్లు కుట్రపని...డబ్బులు ఆశకి ఈ భూములని అన్యాక్రాంతంచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొత్త కమిటీ ఆ భూములన్నిటినీ కూడా తీసుకుంటుందని అన్యాక్రాంతమైన భూములు అన్నిటిని కూడా మల్ల గుడి పరిధిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. కొన్నిటిని సీజ్ కూడా చేయడం జరిగిందన్నారు. ఎండోమెంట్ వారి సహాయంతో ఈ దుష్ప్రచారం చేసే వారి వెనకాల బీఆర్ఎస్ సంబంధించిన వ్యక్తులు కొందరు ఉన్నారని, ఈ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. గుడి భూమి మీద అభండాలు వేసే వారిపై లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్,హరీష్ కుమార్,శ్రీనివాస్, అఖిలేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ డివిజన్ పై జలమండలి అధికారుల నిర్లక్ష్యం..

### ఫిర్యాదు చేసిన స్పందించని డీజీఎం,జిఎం.. -రహదారులపై నెలల కొద్ది పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని మేనేజర్..

### డీజీఎం జిఎం నిర్లక్ష్యంతో జలమండలిలో నిత్యం సమస్యలే..

### ఏసీ గదులకే పరిమితమైన ఉన్నత అధికారులు,చర్యలు తీసుకోవడంలో విఫలమైన ఎండి..







**ప్రజావినికిడి,(తార్నాక):**
తార్నాక జలమండలి పరిధిలో అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోంది.రహదారిపై మురుగునీరు ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. సాక్షాత్ గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్య వహిస్తున్న తార్నాక డివిజన్ పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంటే అధికారుల నిర్లక్ష్యం పై ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అయితే తార్నాక చౌరస్తా లో ఉన్న డెక్కన్ హోటల్ నిర్వహణ ప్రారంభం కావడంతో హోటల్లో ఉన్న చెత్తాచెదారం డ్రైనేజీ పైపుల ద్వారా పంపుతున్నారని దానితో నిత్యం డ్రైనేజీ పొంగి విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తుందని అక్కడి నుండి వెళ్లే పాదాచారులకు వాహనాదారులకు అనేక ఇక్కట్లు కలుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా ఈ డ్రైనేజీ మురికి నీరు ప్రవహించి తార్నాక లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన ఫారెన్ హాస్టల్ ముందు మురిగినీరు చేరి చిన్న కుంటల మారి ఎప్పుడు దుర్గంధం వ్యాపిస్తుందని విదేశీ విద్యార్థులు నివసించే హాస్టల్ వద్ద 24 గంటలు మురుగు కంపు కొడుతుంటే జలమండలి అధికారులు ఎందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు మండిపడుతున్నారు. తార్నాక జలమండలి అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీలో హోటల్ వ్యర్థాలు చేరి భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని హోటల్ యజమాని పెద్ద పైపులైన్ ఏర్పాటు చేసుకోవాలని గతంలో అధికారులు సూచించిన హోటల్ యజమాని లెక్క చేయలేదని అయిన అధికారులు చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఈ దుర్గంధం వల్ల క్రిమి కీటకాలు వ్యాపించి అక్కడి నుండి వెళ్లే పాదాచార్లకు వాహనాదారులకు గొంతు నొప్పులు ఏర్పడుతున్నాయని దీనిపై వెంటనే స్థానిక డిప్యూటీ మేయర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జలమండలి డీజీఎం, జిఎంలు విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోడ్లపై డ్రైనేజీ ఏరులై పారుతున్న అసలు వాళ్లు పట్టించుకోవడంలేదని ఇంత బాధ్యతారహిత్యంగా ఉన్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండిని కోరుతున్నారు.

# బెస్ట్ అవైలేబుల్ స్కూల్స్ (బిఎఎస్) పై ఎస్సీడిడి సెక్రటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి సమీక్ష..

### విద్యా,బోధన,భోజన సౌకర్యం,మౌలిక వసతులపై సమీక్ష..

### పాల్గొన్న కమిషనర్ క్షితిజ,అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్..జిల్లా అధికారులు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (బిఎఎస్) స్కీమ్ లో ఎంపికైన విద్యార్థుల విద్యా బోధనలు, యోగక్షేమాలపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సెక్రటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి సమీక్ష నిర్వహించారు.ఎస్సీ డీడీ కమిషనర్ క్షితిజ, అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్,జిల్లా అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. 2025 - 26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులాల డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ లో బిఎఎస్ స్కీం కింద ఎంపికైన విద్యార్థుల విద్యా బోధన, యోగక్షేమాల పై గత మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే.ఆ సందర్భంగా బిఎఎస్ స్కీం కింద ఎంపికైన
ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలని, సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం సూచించిన విషయం తెలిసిందే.బకాయిల్లో 25% నిధులను వెంటనే విడుదల చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.బిఎఎస్ విద్యార్థుల విద్య, వైద్య,మౌలిక వసతులపై కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా జిల్లా కలెక్టర్ లు స్వయంగా పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.ఈ మేరకు ఎస్సీడిడి సెక్రటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ క్షితిజ, అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ డిప్యూటీ డైరెక్టర్లు,డీఎస్సీడీవోల తో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాల లలో ఎంపికైన బిఎఎస్ విద్యార్థుల హాజరు పట్టికను, అదేవిధంగా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అందజేస్తున్న విద్యా, బోధన,భోజన సౌకర్యం,మౌలిక వసతులపై సమీక్షించారు.
బిఎఎస్ విద్యార్థులలో ఒక్క డ్రాప్ ఔట్ కూడా లేకుండా డిప్యూటీ డైరెక్టర్లు, డిఎస్సిడిఓ లు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.
ఇటీవల కాలంలో బిఎఎస్ పథకం కింద ఎంపికైన విద్యార్థుల పట్ల ఆయా పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరించిన తీరుపై సెక్రటరీ ఆరా తీశారు.
గత మంగళవారం డిప్యూటీ సీఎం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి సమీక్షా అనంతరం జిల్లా అధికారులు తీసుకున్న తదుపరి చర్యల గురించి సెక్రటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి సార్ సమీక్షించారు.జిల్లా అధికారుల సమీక్షలో బిఎఎస్ స్కీం కింద ఎంపికైన విద్యార్థుల విద్యా బోధన, భోజన వసతి,యోగక్షేమాలపై సెక్రటరీ,డిప్యూటీ డైరెక్టర్లు డి ఎస్ సి డి ఓ ల పర్యవేక్షణ పై సెక్రటరీ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
కాంగ్రెస్ హయాంలో అన్ని పథకాలు బందులే అని బతుకమ్మ చీరలు,దళిత బంధు,బీసీ బంధు, మైనార్టీ బంధు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను బందు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీ ఓటుతో బుద్ధి చెప్పాలని ఓటర్లతో మాట్లాడారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కొరకు ఎల్లారెడ్డి గూడలోని బిఎస్ఎన్ఎల్ కాలనీలో అలాగే అంబేద్కర్ నగర్ లో ప్రచారంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన తప్పులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే హైడ్రా ఆగిపోతుందని పథకాల అమలు అవుతాయని ప్రజలకు వివరించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ప్రచారంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, స్థానిక నాయకులు వార్డు కోఆర్డినేటర్లు ఇన్చార్జులు మహిపాల్ రెడ్డి,అవినాష్ గౌడ్,సత్యనారాయణ,జంగాగళ్ళ అనిల్,మధుకర్, మోహన్ సత్యనారాయణ బిక్షపతి,మురళి,దినేష్ సాగర్,సంతోష్ యాదవ్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి,షాది ముబారక్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ. 80,09,280 విలువైన చెక్కులు అందజేత..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరి కూడా మండలానికి సంబంధించి 69 చెక్కులు,కొత్తూరు మండలానికి చెందిన 11కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కు సంబంధించిన చెక్కులను మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ.80,09,280 విలువైన చెక్కులు ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడపడుచులకు అండగా షాది ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు నిరంతరం ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మండలాలనాయకులు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శార్మ్ ఎల్-షేఖ్ పీస్ సమ్మిట్ లో భారత ప్రతినిధిగా కీర్తి వర్ధన్ సింగ్




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
విదేశాంగ,పర్యావరణ, అటవీ వాతావరణ మార్పు శాఖల రాష్ట్ర మంత్రిగా ఉన్న కిర్తి వర్ధన్ సింగ్, ఈజిప్టులోని శార్మ్ ఎల్-షేఖ్ నగరంలో జరిగిన శార్మ్ ఎల్-షేఖ్ శాంతి సదస్సులో పాల్గొన్నారు.అక్టోబర్ 12న ఆయన ఈజిప్టుకు చేరుకున్నారు.ఎక్స్ వేదికపై ఆయన ఇలా పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రతినిధిగా గాజా శాంతి సదస్సులో పాల్గొనడానికి చారిత్రాత్మక నగరం కైరో చేరుకున్నాను.అక్టోబర్ 13న జరిగిన సదస్సు సందర్భంగా,మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈజిప్ట్ అధ్యక్షుడు హిజ్ ఎక్సలెన్సీ అబ్దల్ ఫత్తా ఎల్-సీసీని కలిశారు. ఆ సందర్భంగా ఆయన ఎక్స్ లో రాశారు.శార్మ్ ఎల్-షేఖ్ జరిగిన గాజా పీస్ సమ్మిట్ సందర్భంగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దల్ ఫత్తా ఎల్-సీసీ ని కలవడం గౌరవంగా ఉంది.భారత్,ఈజిప్ట్ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం చారిత్రాత్మకమైనది సజీవమైనది.ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా శాంతి,సంభాషణ పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబించింది. మధ్యప్రాచ్యంలో శాంతి,స్థిరత్వం శాశ్వత భద్రత పట్ల భారతదేశం తన అచంచల నిబద్ధతను మరోసారి ధృవీకరిస్తుంది.సింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను కూడా కలిశారు.శార్మ్ ఎల్-షేఖ్,ఈజిప్ట్ లో జరిగిన గాజా పీస్ సమ్మిట్లో ప్రధానమంత్రి ప్రత్యేక ప్రతినిధిగా పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్ష సమావేశం..

**సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు..**

**పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**ఎమ్మెల్యేలు బండారు లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా తెలంగాణ భవన్ లో సోమాజిగూడ డివిజన్ ఇన్చార్జిలతో,అదేవిధంగా బూత్ స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా డివిజన్ డివిజన్ ఇన్చార్జిలతో,బూత్ స్థాయి నాయకులతో ఉప ఎన్నికల ప్రచారంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 420 మాటలకు 42శాతం రిజర్వేషన్లు ధమాల్..

**బీసీ లను నమ్మించి మోసం చేసిన పాలన..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రాష్ట్రం లో 4% ఉన్న అగ్రవర్గాలకు 10% రిజర్వేషన్లు, 56%ఉన్న బీసీ లకు 42%రిజర్వేషన్లు ఇవ్వడానికి మనసొప్పని అగ్రవర్ణ పాలకులు మనం వాళ్లనుండి అడుక్కోవడం కాదు మన హక్కు మనకి కావాలని అడుగుదాం అని బీసీ సేన నాయకురాలు జయ తెలిపారు.మనం ఎంతో మనకు అంత అనే నినాదంతో అందరం కలిస్తే మనకు వాళ్ళు వీళ్ళు ఇచ్చే అవసరం లేదనీ మన హక్కు మనమే మనమే నెరవేర్చుకుందాము అని తెలిపారు. కాంస్టిట్యూషన్ ప్రకారం ఈ బిల్లును పార్లమెంట్లో ఆమోదించరు.అని తెలిసి కూడా మనలను బీసీ లను నమ్మించింది ఈ అగ్రవర్గాల పాలకులు.ఇలాంటి నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికలో బీసీ లు అందరం కలసి తగిన బుద్ధి చెబుధాం అని పేర్కొన్నారు.

# బి సి రిజర్వేషన్ 42శాతం అమలు చేయాలి..



**ప్రజావినికిడి,(ఆర్ కే పురం):**
ఆర్ కే పురం డివిజన్ యన్ టి ఆర్ నగర్ సిపియం పార్టీ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేశారు.సిపియం పార్టీ శాఖ కార్యదర్శి యం గోపినాయక్ సిపియం పార్టీ సరూర్ నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ,బిసి లకు 42శాతం రిజర్వేషన్ అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు పరిచకుండా గవర్నర్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం చేపినటు వ్యవహరిస్తూన్నారు. హైకోర్ట్ ఇచ్చిన స్టేను రద్దు చేయాలని 9వ షెడ్యూల్ చేర్చి బిసి బిల్లును రాజ్యాంగా సవరణ చేస్తూ స్టానిక సంస్టల ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ అమల్లు చేయాలని కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తూ 18వ తేదిన జరిగే బందు కు సిపియం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది.
ఈ కార్యక్రమంలో జగన్,యాదవ్,మున్న, పరమేష్,శంకర్,షకీల్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లతో అసభ్య కంటెంట్ చేస్తే కేసులే

**యూట్యూబర్లకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక**



హైదరాబాద్ **అక్టోబర్ 16ప్రజావినికిడి,**
: వ్యూస్, లైక్‌ల కోసం మైనర్లతో అసభ్యకర వీడియోలు తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు పలు క్లిప్పుంగులతో గురువారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. వ్యూస్, లైక్‌ల మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా ? అంటూ ప్రశ్నించారు. మీరు ప్రాచుర్యం పొందేందుకు చిన్నారుల భవిష్యత్తును పణంగా పెట్టడం ఏంటని, అలాంటి వీడియోలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూల పేరిట మైనర్లతో అసభ్యకర కంటెంట్ రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేయడం బాలల హక్కుల ఉల్లంఘన అని, జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం నేరమని తెలిపారు. ఈ తరహా కంటెంట్ చేసేవారి పట్ల కఠినంగా ఉంటామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్షణమే ఆ వీడియోలు తొలగించకపోయినా, భవిష్యత్తులో అలాంటి కంటెంట్ మళ్లీ అప్‌లోడ్ చేసినా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోల గురించి పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను కూడా కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కాగా, సీపీ సజ్జనార్ ఎక్స్‌లో చేసిన పోస్టుతో అప్రమత్తమైన పలు యూట్యూబ్ చానెళ్ల నిర్వాహకులు.. తమ చానెళ్లు, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల నుంచి అభ్యంతరకర వీడియోలు, రీల్స్‌ను వెంటనే తొలగించారు.

# ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన సడలింపు పై సంతోషం..ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరఫున ప్రకటన చేయడం ఎంతో సంతోషాన్ని నింపిందని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రాల్లో చాలామంది ఈ నిబంధనల వల్ల అర్హులు కాలేకపోయారని ఇప్పుడు ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించడం ఎంతో సముచిత న్యాయమని తెలిపారు.షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల తరఫున కృతజ్ఞతాలనీ తెలిపారు.రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయనీ ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పోటీకి అర్హులుగా నిలుస్తారని ఇది భారీ ఊరట అని ఇబ్రహీం తెలిపారు.

# శంషాబాద్ లో మద్యం షాపులకు మహిళ దరఖాస్తులు..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** శంషాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ పరిధిలోని 44,45 మద్యం షాప్ లకు శంషాబాద్ శంషాబాద్ ఎక్సైజ్ సూపర్ డెంట్లో ఒక మహిళ మద్యం షాప్ కోసం దరఖాస్తులను వేశారు.మద్యం షాప్ కి మహిళా దరఖాస్తు చేయడం మహిళా ఎక్సైజ్ సూపర్డెంట్ కు దరఖాస్తు అందివ్వడం కోస మెరుపుగా మారింది.శంషాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణప్రియ ఏఎస్ శ్రీనివాసరెడ్డి సిఐ దేవేందర్రావు డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్ లు దరఖాస్తులు తీసుకుంటున్న సమయంలో ఉన్నారు.

# రాష్ట్ర బందుకు ఓబీసీ ఉద్యోగుల మద్ధతు



**ప్రజావినికిడి, (ఆబిడ్స్):** తెలంగాణ రాష్ట్రంలో జరగే స్థానికి సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనకు రేపు (అక్టోబర్ 18)న కేంద్ర ప్రభుత్వ రంగాల సంస్థ ఓబీసీ ఉద్యోగుల సంఘం,బీసీ మహిళా జేఏసీ మద్ధతు తెలిపింది.హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాన కర్ణాచారి,బీసీ మహిళా జేఏసీ చైర్మన్ భాగ్యలక్ష్మి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి మోసం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఇచ్చినట్టు ఇచ్చి నోటికాడి ముద్దను లాక్కున్నారని ద్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రిజర్వేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్ కు తమ పూర్తి మద్ధతునిస్తున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా జేఏసీ చైర్మన్, వైస్ చైర్మన్,ఓబిసి ప్రధాన కార్యదర్శి పాండు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, రామ్మూర్తి,కోశాధికారి రామరాజు, ఉపాధ్యక్షులు సంజీవ్ గౌడ్,ప్రదీప్ కుమార్, చెన్నయ్య,ఆర్బిఐ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప దేవాలయం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బీరప్ప దేవాలయం శంకుస్థాపన కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విచ్చేసి బీరప్ప దేవాలయానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ మరియు బీరప్ప దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ చిగుర్ల ఆంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ బైర.ఎల్లయ్య ఎమ్మెల్యే కు స్వాగతం పలికి బీరప్ప దేవాలయం పనులు ప్రారంభించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని

# దర్శించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రధాని మోడీతో పాటు స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.**


**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.**

**మల్లికార్జున స్వామి వారికి బిల్వార్చన, రుద్రాభిషేకం పూజలు నిర్వహించిన ప్రధాని.**

**శ్రీ చక్రానికి కుంకుమార్చన చేసిన ప్రధాని.**

**8 వేల మంది శివ సైనికులు కాషాయ వస్త్రధారణతో ప్రధానికి ఘన స్వాగతం.**





**నంద్యాల అక్టోబర్ 16ప్రజావినికిడి,**
భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు పయనమయ్యారు.

నంది మండపం సర్కిల్ నుండి గంగాధర మండపం వరకు మార్గమంతా దాదాపు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో నిలబడి హర హర మహాదేవ అంటూ ప్రధానమంత్రి గారికి ఘన స్వాగతం పలికారు.దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు.అనంతరం మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతి, మంత్రపుష్పాలతో భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ శిఖర దర్శనం చేసుకున్నారు.ఆ తర్వాత ప్రధానమంత్రి గారు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు.తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు చతుర్వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రధానమంత్రి గారికి సమర్పించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవ ప్రద భారత ప్రధానమంత్రి గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విష్ణు చరణ్ గారు, అడిషనల్ ఐజి ఆకే రవి కృష్ణ, పోలీసు ఉన్నతాధికారి అధి రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు ప్రధానమంత్రిని అనుసరించి పాల్గొన్నారు.






# తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది.

ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహార్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి



వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

---

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

**• మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు**

**• మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**వాషింగ్టన్,అక్టోబర్16:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా




కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

## ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

**• పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం**

**• ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్16:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.



---

## పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

**• భారత్‌లో సంబంధాలు దెబ్బతీసుకుంటున్నారు**

**• అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ వ్యాఖ్యలు**

**వాషింగ్టన్,అక్టోబర్16:** పాక్‌తో చెలిమి కోసమే ట్రంప్ ఆరాటం అని, అందుకు భారత్‌తో చెలిమిని వదులుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అహంభావంతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకోసం భారత్-అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్‌కు అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులు కుంటున్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్-అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతున్నారు. ట్రంప్ చేసిన ఈ భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోందని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో, అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారులుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇమాన్యుయేల్ గతంలో ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు.



## సనాతనమా సామాజిక న్యాయమా..



భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా జరిగిన బూటు దాడి అత్యంత ఆందోళనకరమైనది. దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదు. ముఖ్యంగా రాజ్యాంగ రక్షణ బాధ్యత గల ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచి తగిన స్థాయిలో ఖండన వెల్లడి కాలేదు. ఈ దాడి చేసిన లాయర్ రాకేశ్ కిశోర్ సనాతన ధర్మాన్ని ప్రస్తావించారు. దానిని కాపాడడమే తన దాడి ఉద్దేశమని స్పష్టం చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్నవారు అదే ధర్మానికి అండగా నిలబడినవారు కావడం ఇక్కడ గమనించవలసిన విషయం. తాను కూడా దళితుడనేనని 71 సంవత్సరాల రాకేశ్ కిశోర్ ప్రకటించారు. దళిత కోణానికి ఎక్కువ ప్రాధాన్యం లభించకుండా చూడడానికి ఈ దాడి చేయించినవారు అందుకు దళితుడినే ఉపయోగించారని భావించవచ్చు.ఈ వివాదం నేపథ్యంలోకి వెళ్తే- ఖజురహోలో ముఖం తొలగించిన దేవతామూర్తి విగ్రహం తాను ఇష్టంగా ఆరాధించే విష్ణువు విగ్రహమనీ, దానిని పూర్వస్థితికి తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలనీ కోరుతూ రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో దావా వేశారు. ఈ విగ్రహం మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సముదాయంలోని జవారి ఆలయంలో ఉన్నది. ఖజురహో ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ – యునెస్కో పరిధిలోనిది. మొగలాయీల కాలంలో దెబ్బతిన్నదని చెబుతున్న ఈ విగ్రహం శతాబ్దాలుగా భారత పురా సర్వే సంస్థ (Archeological Survey of India- ఏఎస్ఐ) నిరాదరణకు గురి అవుతున్నదని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. తమ ఇష్టదైవం పరిపూర్ణ విగ్రహాన్ని ఆరాధించడానికి భక్తులకు గల ప్రాథమిక హక్కును ఇది ఉల్లంఘిస్తున్నదని అన్నారు. దేశ పౌరులకు ఆరాధనా స్వేచ్ఛను హామీ ఇస్తున్న రాజ్యాంగం 25వ అధికరణ కింద జనహిత వ్యాజ్యాన్ని పిటిషనర్ దాఖలు చేశారు.దీనికి సమాధానంగా 'ముఖం కోల్పోయిన పురాతన విగ్రహాన్ని అలాగే ఉంచవలసిన బాధ్యత తమపై ఉన్నదనీ, దాని స్థానంలో కొత్త దానిని చేర్చడం పురా సంపద పరిరక్షణ నియమాలనూ, ఆ మేరకు గల అంతర్జాతీయ వారసత్వ నిబంధనలనూ ఉల్లంఘించడమే అవుతుంద'నీ ఏఎస్ఐ స్పష్టం చేసింది. జస్టిస్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం ఇదే విషయాన్ని విశదీకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని ప్రజాప్రయోజన వ్యాజ్యం అనడానికి బదులు ప్రచార ప్రయోజన వ్యాజ్యం అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మీరు గాఢమైన విష్ణుభక్తుడినని చెప్పుకుంటున్నారు కాబట్టి విగ్రహ పునరుద్ధరణకు ఆయన్నే ప్రార్థించండి' అని విచారణ సమయంలో పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారని తెలిసింది. "సనాతన ధర్మాన్ని అవహేళన చేయడాన్ని సహించబోము" అని లాయర్ రాకేశ్ కిశోర్ బూటు విసురుతూ అరిచారు.తనపై దాడి సమయంలో గవాయ్ మెచ్చుకోదగిన ప్రశాంతతను, పరిణతిని ప్రదర్శించారు. ఆయన తలచుకుంటే రాకేశ్ కిశోర్ అరెస్టుకు ఆదేశించి ఉండవచ్చు.

# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!

### నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే ఓడిపోతావు: విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన %శ% అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. వెస్టిండీస్‌తో



సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు. గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.



## పెర్త్‌లో ఎవరికి బెర్త్

**• ఎవరు బెంచ్‌కే పరిమితం • గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్**

**• యశస్వి జైస్వాల్‌కు నిరాశేనా • 19న ఆస్ట్రేలియాతో తొలి వన్డే**

భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. ఈ సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా లేరు. టెస్ట్ తర్వాత వన్డేలకు కూడా శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. గిల్ సారథ్యంలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. పెర్త్‌లో ఎవరికి అవకాశం దక్కుతుంది, ఎవరు బెంచ్‌కే పరిమితం కానున్నారు. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీని కారణంగా యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. కోహ్లీ వన్డే రికార్డు విషయానికి వస్తే, 302 మ్యాచ్‌లలో 14,181 పరుగులు చేశాడు. మరో 54 పరుగులు చేస్తే, వన్డే ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కుమార్ సంగక్కరను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంటాడు. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే అవకాశం ఉంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. అయ్యర్ 70 వన్డేలలో 2,845 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉంది, ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఆరో స్థానంలో ఆడవచ్చు. అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు, అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ బార్ట్-టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు.స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్:రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ

## పెర్త్‌లో చరిత్ర సృష్టించనున్న రోహిత్



భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకుంది. అక్టోబర్ 19 నుంచి ఈ పర్యటన ప్రారంభమవుతుంది. అదే రోజు పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. అయితే, ఆస్ట్రేలియాపై పర్త్‌లో జరగబోయే ఈ తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బరిలోకి దిగితే, ఒక అరుదైన చరిత్రను సృష్టించబోతున్నాడు. భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్టోబర్ 19న పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరగబోయే తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటే, అది అతనికి 500వ అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది. 2007లో అరంగేట్రం చేసినప్పటి నుంచి రోహిత్ 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ అరుదైన మైలురాయిని అందుకోవడానికి రోహిత్ కేవలం ఒక మ్యాచ్ దూరంలో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 500 మ్యాచ్‌లు ఆడిన ఐదో భారతీయ ఆటగాడిగా రోహిత్ శర్మ చరిత్ర సృష్టించబోతున్నాడు. ఇప్పటివరకు కేవలం నలుగురు భారత దిగ్గజాలు మాత్రమే ఈ ఘనతను సాధించారు. వారిలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు), రన్ మెషీన్ విరాట్ కోహ్లీ (550 మ్యాచ్‌లు), కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని (535 మ్యాచ్‌లు), మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ (504 మ్యాచ్‌లు). ఈ జాబితాలో చేరడం ద్వారా రోహిత్.. భారత క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని మరింత పదిలపరుచుకోనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా 500 లేదా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన 10 మంది ఆటగాళ్లలో రోహిత్ శర్మ ఇప్పుడు 11వ ఆటగాడిగా చేరనున్నారు. ఈ జాబితాలో నలుగురు భారతీయ క్రికెటర్లతో పాటు, శ్రీలంకకు చెందిన దిగ్గజాలు మాహేల జయవర్ధనే (652), కుమార్ సంగక్కర (594), సనత్ జయసూర్య (586), ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ (560), పాకిస్తాన్ షాహిద్ అఫ్రిది (524), దక్షిణాఫ్రికాకు చెందిన జాక్వెస్ కలిస్ (519) ఉన్నారు. ఈ క్లబ్‌లో శ్రీలంక నుంచి అత్యధికంగా ముగ్గురు ఆటగాళ్లు ఉండగా, భారత్ నుంచి ఐదో ఆటగాడిగా రోహిత్ స్థానం దక్కించుకోనున్నాడు. తన 500వ మ్యాచ్ ఆడటానికి ముందు రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో గణాంకాలు చాలా పవర్ఫుల్‌గా ఉన్నాయి. ఇప్పటివరకు 499 మ్యాచ్‌లలో అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తం 50 సెంచరీలతో 19,700 పరుగులు చేశాడు.

## అటు భారత మహిళల జట్టు..

**• ఇటు భారత పురుషుల జట్టు**

**• ఒక్కరోజే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లు!**



భారత్‌లో క్రికెట్‌కు ఉండే క్రేజ్ వేరు. టీమ్‌ఇండియా మ్యాచ్ ఏదైనా వీకెండ్‌లో వస్తుందంటే ఆ మజా వేరుగా ఉంటుంది. అలాంటిది ఒక్క ఆదివారమే టీమ్‌ఇండియా రెండు వన్డే మ్యాచ్‌లు ఆడడం చూస్తే. ఇంకేముంది ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషిగా ఉంటారు. ఇప్పుడు క్రికెట్ లవర్స్‌కు అలాంటి ఆదివారమే రానుంది. అక్టోబర్ 19న ఫ్యాన్స్‌కు రెండు భారీ మ్యాచ్‌లు చూసే అవకాశం కలగనుంది. దీంతో దీపావళి పండగకు ముందే సండే డబుల్ ధమాకా ఉండనుంది.ఈ ఆదివారం (అక్టోబర్ 19న) భారత పురుషుల జట్టు ఆస్ట్రేలియా పర్యటనను ఆరంభించనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆదివారం తొలి వన్డేలో ఇరుజట్లు తలపడనున్నాయి. పెర్త్‌లోని ఆప్టస్ క్రికెట్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. ఉదయం 9:00 గంటలకు ఆట ప్రారంభమవుతుంది. భారత్ వన్డేల్లో తొలిసారి యంగ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో అంతర్జాతీయ మ్యాచ్ అడనుంది. అటు ఆస్ట్రేలియా కూడా బలమైన జట్టుతోనే టీమ్‌ఇండియాను ఢీ కొట్టనుంది. మిచెల్ మార్ష్ నాయకత్వంలోని ఆసీస్ యువ పేసర్లగా బలంగా కనిపిస్తుంది. దీంతో మైదానంలో హెూరాహెూరీ పోటీ ఖాయంగా కనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా టీమ్‌ఇండియా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో బరిలో దిగనున్నారు. దీంతో ఫ్యాన్స్ అందరూ ఈ మ్యాచ్ కోసం ఆత్రుకగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు, భారత మహిళల జట్టు వన్డే వరల్డ్‌కప్‌లో మరో పోరుకు సిద్ధమైంది. పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న ఇంగ్లాండ్‌తో భారత్ మహిళల జట్టు ఆదివారం ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3:00 గంటలకు మధ్యప్రదేశ్ ఇందౌర్‌లోని హెూల్కర్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఇందులో హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత్ రెడీ అవుతుండగా, నాట్ సీవర్ నాయకత్వంలో ఇంగ్లాండ్ బరిలో దిగనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో మహిళల మ్యాచ్‌పైనా ఫుల్ బజ్ ఉంది. ఇలా రానున్న ఆదివారం ఒకే రోజు టీమ్‌ఇండియా పురుషుల, మహిళల జట్లు కీలక మ్యాచ్‌ల్లో వేర్వేరుగా వేర్వేరు ప్రత్యర్థులను ఢీ కొట్టనున్నాయి. ఇది క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తోంది. రెండు జట్లు కూడా అదరగొట్టి, రెండింట్లోనూ భారత్ నెగ్గాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## అభిషేక్ శర్మ, స్మృతి మంధానకు అరుదైన అవార్డ్!





టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు అరుదైన ఐసీసీ అవార్డ్ దక్కింది. సెప్టెంబర్ నెలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఈ ఇద్దరి ఆటగాళ్లకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ వరించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన విషయం తెలిసిందే.ఈ టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ శర్మ 200 స్ట్రైక్‌రేట్, 44.58 సగటుతో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ అందుకున్నాడు. అతని విధ్వంసంతో ఈ టోర్నీలో టీమిండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ రేటింగ్ పాయింట్స్ సొంతం చేసుకున్న అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కూడా కొనసాగుతున్నాడు. ఈ ప్రదర్శనతో అభిషేక్ శర్మ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్‌కు నామినేట్ అయ్యాడు. అతనితో పాటు ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ కూడా ఈ అవార్డ్ రేసులో నిలిచాడు. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో రాణించిన జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ కూడా పోటీ పడగా.. అభిషేక్ శర్మకే ఈ అవార్డ్ వరించింది. అభిషేక్ శర్మ కెరీర్‌లో ఇదే తొలి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ కావడం గమనార్హం. ఈ అవార్డ్ గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ ఐసీసీ అవార్డ్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. కీలకమైన మ్యాచ్‌లు గెలిపించినందుకు ఈ అవార్డు దక్కడం మరింత ఆనందంగా ఉంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల నుంచి కూడా విజయాలను అందుకునే జట్టులో భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉంది. టీ20 ఫార్మాట్‌లో ఇటీవల మేం సాధించిన విజయాలు.. మా టీమ్ కల్చర్, పాజిటివ్ మైండ్ సెట్‌కు ప్రతిబింబం.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మంధాన అద్భుత ప్రదర్శన కనబర్చింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 58, 117, 125 పరుగులతో సత్తా చాటింది. మూడు మ్యాచ్‌ల్లో 77 సగటుతో 308 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో మంధాన 50 బంతుల్లోనే సెంచరీ బాది ఆకట్టుకుంది. మంధానతో పాటు సౌతాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్, పాకిస్థాన్ ప్లేయర్ సిద్రా అమిన్ ఈ అవార్డ్ రేసులో నిలవగా మంధాననే వరించింది. ఈ అవార్డు తనకు ప్రోత్సాహకం వంటిదని మంధాన తెలిపింది. ఇలాంటి అవార్డులు తన ఆట మరింత మెరుగయ్యేందుకు ఉపయోగపడుతాయని చెప్పింది. తన లక్ష్యం ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టుకు విజయాలు అందించడమేనని స్పష్టం చేసింది.

## భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమి

**- రోహిత్, అర్ష్‌దీప్ పోరాటం వృథా..**

జూనియర్ హాకీ టోర్నీ సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో భారత్‌కు మరో పరాజయం ఎదురైంది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమిపాలైంది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టీమిండియాకు ఇది రెండో పరాజయం.భారత్ తరఫున కెప్టెన్ రోహిత్(22వ నిమిషం), అర్ష్‌దీప్ సింగ్(60వ నిమిషం) గోల్స్ చేశారు. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్రావెల్ (39వ నిమిషం, 42వ నిమిషం), ఆండ్రూ పాట్రిక్ (40వ నిమిషం), కెప్టెన్ డిలన్ డౌనీ (51వ నిమిషం) గోల్స్ సాధించారు.మ్యాచ్ తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు హెూరాహెూరీగా తలపడటంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికే టీమిండియాకు పెనాల్టీ కార్నర్ లభించింది. ఈ అవకాశాన్ని భారత కెప్టెన్ రోహిత్ గోల్‌గా మలిచాడు. ఆ వెంటనే 25వ నిమిషంలో అమిర్ అలీ గోల్ కోసం ప్రయత్నం చేయగా.. ఆస్ట్రేలియా గోల్ కీపర్ అడ్డుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆసీస్ వరుగా మూడు గోల్స్ నమోదు చేసి పైచేయి సాధించింది.39వ నిమిషంలో అద్భుతమైన మూవ్‌తో ఆస్కార్ స్రావెల్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. 40వ నిమిషంలో ఆండ్రూ పాట్రిక్ గోల్ కోట్టగా.. మరో రెండు నిమిషాల వ్యవధిలోనే మరో గోల్ కొట్టిన ఆస్కార్ ఆసీస్ ఆధిక్యాన్ని మూడింతలు చేశాడు. ఆఖరి క్వార్టర్‌లో డిలన్ డౌనీ గోల్ కొట్టి విజయాన్ని ఖాయం చేశాడు.

# తిలక్ వర్మ కటౌట్ తో
# మెగాస్టార్ బిగ్ సర్‌ప్రైజ్

షూటింగ్ సెట్ అంటే లైట్స్, కెమెరా, యాక్షన్ అనే హడావుడి ఉంటుంది. కానీ, 'మన శంకర వరప్రసాద్ గారు' సెట్‌లో ఆ రోజు సీన్ రివర్స్ అయింది. సినిమా హంగామాను పక్కనపెట్టి, క్రికెట్ ఫీవర్ నడిచింది. దానికి కారణం, మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ యంగ్ క్రికెట్ సెన్సేషన్ తిలక్ వర్మకు ఇచ్చిన స్వీట్ సర్‌ప్రైజ్. ఇది చూశాక, చిరును ఎందుకు 'బాస్' అంటారో మరోసారి క్లియర్‌గా అర్థమైంది. ఇది కేవలం ఒక అభినందన కాదు, ఒక లెజెండ్ చూపించిన క్లాస్. చిరంజీవి ఎప్పుడూ కూడా టాలెంట్ ఉన్న వారికి తనదైన మద్దతు ఇస్తుంటారు. అవసరమైతే వారు మరో రేంజ్ కు వెళ్లేలా సపోర్ట్ చేస్తారు. ఇక ఆసియా కప్‌లో పాక్‌పై తిలక్ వర్మ ఆడిన ఇన్నింగ్స్‌కు దేశం మొత్తం ఫిదా అయిన విషయం తెలిసిందే. ఇక మెగాస్టార్ కూడా తిలక్ ఆటపై ఇదివరకే ప్రశంసలు కురిపించారు. ఇక ఆ కుర్రాడిని తన సెట్‌కు పిలిచి, పర్సనల్‌గా అభినందించాలని ఫిక్స్ అయ్యారు. ఇది కేవలం క్రీడలను గౌరవించడమే కాదు, కరెక్ట్ టైమ్‌లో కరెక్ట్ టాలెంట్‌ను గుర్తించి ఇచ్చే మెగా కిక్. సెట్‌లోకి తిలక్ ఎంటర్ అవ్వగానే, మొత్తం వైబ్ మారిపోయింది. చిరు అతన్ని ఎంతో ఆప్యాయంగా పలకరించి, శాలువాతో సత్కరించారు. అసలు సిసలైన మూమెంట్ అప్పుడు వచ్చింది. తిలక్ కెరీర్‌కే హైలైట్‌గా నిలిచే విన్నింగ్ షాట్‌ను ఒక మైండ్‌బ్లోయింగ్ పెయింటింగ్‌గా మార్చి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ తర్వాత కేక్ కటింగ్, నయనతార, అనిల్ రావిపూడి, నిర్మాతల అప్లాజ్.. ఆ మూమెంట్ నెక్స్ట్ లెవెల్. ఈ సర్‌ప్రైజ్ తిలక్ వర్మకు ఎలాంటి బూస్ట్ ఇస్తుందో మాటల్లో చెప్పలేం. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు ఏకంగా మెగాస్టార్ నుంచి ఇలాంటి రెస్పెక్ట్ దొరకడం అంటే, అది అతని కాన్ఫిడెన్స్‌ను స్కై లెవెల్‌కి తీసుకెళ్తుంది. ఇది అతని పర్ఫార్మెన్స్‌పై ఖచ్చితంగా పాజిటివ్ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇక తిలక్ వర్మను మెగాస్టార్ ఇదివరకే కలిశారు. గతంలో టీ20



వరల్డ్ కప్ ఫైనల్స్ లో కూడా పక్కనే కూర్చుని అతనితో మ్యాచ్ చూశారు. ఇక మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతికి రిలీజ్ కానుంది. ఫ్యాన్స్‌కు కావాల్సిన వింటేజ్ చిరును, ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌ను, గ్రేస్‌ను ఈ సినిమాలో పక్కాగా చూపిస్తానని అనిల్ రావిపూడి మాటిచ్చాడు. దానికి శాంపిల్‌గా వచ్చిన 'మీసాల పిల్ల' పాట ఇప్పటికే యూట్యూబ్‌లో నేషనల్ వైడ్ సెన్సేషన్ క్రియేట్ చేసి, సినిమాపై అంచనాలను స్కై లెవెల్‌కి తీసుకెళ్లింది. సుస్మిత కొణిదెల, సాహు గారపాటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా వెంకటేష్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు.



# పెద్ది ఆ ఛాన్స్ ఇవ్వొద్దంటున్న చరణ్..!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్దితో పెద్ద టార్గెట్ నే పెట్టుకున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి కపూర్ నటిస్తుంది. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు పెద్దితో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తుంది. దేవర ఎన్టీఆర్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసినా కూడా జాన్వి కపూర్ పోర్షన్ మాత్రం ఆమెకు ఏమాత్రం యూజ్ అవ్వలేదు. అందుకే అమ్మడు పెద్ది మీద చాలా హోప్స్ తో ఉంది. బుచ్చి బాబుకి చరణ్ రూల్స్.. ఐతే పెద్ది సినిమా విషయంలో బుచ్చి బాబుకి చరణ్ కొన్ని రూల్స్ ని పెట్టాడట. సినిమా అనుకున్న విధంగా చేసేలా కంఫర్ట్ జోన్ సిద్ధం చేసిన చరణ్ సినిమా బాగా వస్తుందని మధ్యలో ఆపేసి రెండో పార్ట్ కూడా చేద్దామని ప్లానింగ్ వద్దని అన్నాడట. బుచ్చి బాబుకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన చరణ్ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో ఒక సినిమాగానే ముగించమని చెప్పాడట. ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో రెండు భాగాలు అన్నది ప్యాషన్ అయ్యింది. ఐతే అందులో కొన్ని పార్ట్ 2 కావాల్సిందే అనిపించేలా ఉండగా మరికొన్ని మాత్రం అసలు ఈ సినిమా రెండు భాగాలు అవసరమా అన్నట్టు ఉంటున్నాయి. అందుకే అలాంటి రిస్క్ తీసుకోకుండా పెద్ది సినిమాను పార్ట్ 1 అండ్ 2 అనేలా కాకుండా ఒకే సినిమాగా తెరకెక్కించాలని చెప్పాడట. చరణ్ సజెషన్స్ ని బుచ్చి బాబు కూడా చాలా పాజిటివ్ గా రిసీవ్ చేసుకున్నాడని తెలుస్తుంది. స్టార్ సినిమాలు రెండు భాగాలు.. బుచ్చి బాబు చరణ్ ఈ కాంబోలో వస్తున్న పెద్ది మరోసారి చరణ్ స్టామినా ఏంటో తెలిసేలా చేస్తుందని అంటున్నారు. సినిమాకు రెహమాన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సినిమా రేంజ్ పెంచేస్తాయని అంటున్నారు. సో పెద్ది ప్లానింగ్ చూస్తే చరణ్ రేంజ్ మరోసారి గ్లోబల్ రేంజ్ రీచ్ అయ్యేలా వస్తుందనిపిస్తుంది.

## తెలుగు బిగ్ బాస్ రియాల్టీ షోపై
# పోలీసులకు ఫిర్యాదు




తెలుగులో ప్రసారమవుతున్న ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్' మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఈ కార్యక్రమం అశ్లీలతను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది.

సిద్దిపేటకు చెందిన కమ్మరి శ్రీనివాస్, బి. రవీందర్ రెడ్డి అనే ఇద్దరు యువకులు ఈ ఫిర్యాదు చేశారు. బిగ్ బాస్ షోలో ప్రసారమయ్యే కంటెంట్ కుటుంబంతో కలిసి చూసేలా లేదని, యువతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ షో ద్వారా సమాజానికి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వారు ఆరోపించారు.

గతంలోనూ బిగ్ బాస్ షోపై పలు సందర్భాల్లో విమర్శలు వచ్చాయి. అయితే, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# మీరూ సినిమా మీదే బతుకుతున్నారు..
## 'బుక్ మై షో'పై బన్నీ వాసు ఆగ్రహం



ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ సంస్థ 'బుక్ మై షో'పై టాలీవుడ్ నిర్మాత బన్నీ వాసు సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా టికెట్లు అమ్మే యాప్‌లో అసలు రేటింగ్స్ ఎందుకు పెడుతున్నారంటూ ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఈ విధానం వల్ల సినీ పరిశ్రమకు నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, సినిమాలకు సంబంధించి ఇప్పటికే జర్నలిస్టులు విశ్లేషణాత్మక రివ్యూలు ఇస్తున్నారని, అలాంటప్పుడు ప్రేక్షకులు ఇచ్చే రేటింగ్స్‌తో ప్రత్యేకంగా ప్రయోజనం ఏంటని ఆయన నిలదీశారు. టికెట్ కొనుగోలు చేసే సమయంలోనే ఒక సినిమా బాగుంది, బాగాలేదు అని రేటింగ్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు."'మీరు కూడా సినిమా మీదే ఆధారపడి వ్యాపారం చేస్తున్నారు కదా? ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి' అంటూ బుక్ మై షో యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు. ఈ రేటింగ్స్ కారణంగా సినిమా నిర్మాత నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బన్నీ వాసు చేసిన ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇదిలా ఉండగా, బన్నీ వాసు సమర్పకుడిగా 'మిత్రమండలి' అనే కొత్త సినిమా రాబోతోంది. ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎమ్, మయూర్, ప్రసాద్ బెహరా, విష్ణు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# సంయుక్త 'బ్లాక్ గోల్డ్' కథ ..!



మలయాళి ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో దాదాపు అర డజను తెలుగు సినిమాలు ఉండటం విశేషం. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలను సైతం ఈమె చేస్తోంది. సంయుక్త మీనన్ చివరగా 2023లో డెవిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత ఏడాది లవ్ మీ సినిమాలో నటించినప్పటికీ అది గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే. అంటే దాదాపు రెండేళ్లుగా సంయుక్త మీనన్ నటించిన సినిమాలు రాలేదని చెప్పాలి. ఆ గ్యాప్‌ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సంయుక్త మీనన్ ఫిల్ చేసే విధంగా వరుస సినిమాలకు కమిట్ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో అఖండ 2, స్వయంభూ సినిమాలు ఉన్నాయి. ఇవి కాకుండా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న సినిమాను కూడా సంయుక్త చేస్తుంది. యోగి దర్శకత్వంలో సంయుక్త మీనన్ తెలుగులో ఈమె కొత్తగా యోగి దర్శకత్వంలో ఒక సినిమాకు కమిట్ అయింది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన చింతకాయల రవి సినిమాకు దర్శకత్వం వహించిన యోగి మళ్లీ ఇన్నాళ్లకు ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిందని, దాదాపుగా సగం షూటింగ్ పూర్తి అయిందనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. తాజాగా ఈ సినిమాకు బ్లాక్ గోల్డ్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. టైటిల్‌కి తగ్గట్లుగా ఈ సినిమా కథాంశం ఉంటుందని, సినిమాకు ఈ టైటిల్ సరైన నిర్ణయం అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. అందుకే ఈ టైటిల్ విషయంలో మేకర్స్ తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బ్లాక్ గోల్డ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ చాలా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సంయుక్త ఇప్పటి వరకు పోషించిన పాత్రలతో పోల్చితే ఈ సినిమాలోని పాత్ర చాలా విభిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుందని అంటున్నారు. పైగా సంయుక్త మీనన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా బలమైన పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. కేవలం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఈ లేడీ ఓరియంటెడ్ మూవీ ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. బ్లాక్ గోల్డ్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లేదా అంతకంటే ముందే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు గతంలో భైరవి లేదా రాక్షసి అనే టైటిల్‌ను అనుకున్నారు. చివరకు బ్లాక్ గోల్డ్ టైటిల్‌ను కన్ఫర్మ్ చేశారని యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613